

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
గురువారం | 05 | మార్చి | 2026 | పేజీలు: 08





### విచారణ ఆలస్యమైతే
# ఉద్యమం ఉధృతం

### కర్ల రాజేష్ మృతిపై విచారణలో జాప్యం?

### మంద కృష్ణ మాదిగ

నల్గొండ, అక్షిత ప్రతినిధి : పోలీస్ లాకప్ డెత్ లో మరణించిన కర్ల రాజేష్ మృతిపై కొనసాగుతున్న విచారణలో జాప్యం జరుగుతుందని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, విచారణ అధికారి , డిఎస్పీ జి రవిని కలిశారు. విచారణ అధికారిగా బాధ్యతలు చేపట్టి రెండు నెలలు అవుతున్న కేసు విచారణలో ఎలాంటి పురోగతి గతి లేదన్నారు. జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ ఒత్తిడి మేరకే రీ పోస్టుమార్టం జరిగిందన్నారు. ఇక దాని రిపోర్టు ఎప్పుడు వస్తుందో కూడా తెలియదన్నారు. ఇప్పటికైనా అధికారులు కేసు విచారణ వేగంగా పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే ఆదివారం వరకు పూర్తిస్థాయి విచారణ కంప్లీట్ చేస్తామని ..మిగతా 2లో




### సింగూరుతో 40 వేల ఎకరాలకు
# సాగు నీరు

### సింగూరు జలాశయ భద్రతా పనులు పూర్తి చేయాలి

### జూలై నెలాఖరులోగా రైతులకు సాగునీరు

సంగారెడ్డి, అక్షిత బ్యూరో: రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన సింగూరు జలాశయం భద్రతా పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, జూలై నెలాఖరులోగా రైతులకు సాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రులు అధికారులను ఆదేశించారు. ఆందోల్ నియోజకవర్గంలో నలభై వేల ఎకరాలకు సాగునీరు అందించనున్న పెద్దారెడ్డి ఎత్తిపోతల సాగునీటి పథకానికి సంబంధించిన సమగ్ర ప్రణాళిక నివేదికలను శరవేగంగా సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు. రాష్ట్ర సచివాలయంలో భారీ ..మిగతా 2లో



### కొమ్మాల జాతరకు పోటెత్తిన
# కాంగ్రెస్ ప్రభలు

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట, అక్షిత ప్రతినిధి: గీసుకొండ మండలం కొమ్మాల లక్ష్మీనరసింహ స్వామి జాతరను పురస్కరించుకొని నర్సంపేట నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ఎత్తున తరలివెళ్లాయి. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి రూపొందించిన వందలాది ప్రభ బండ్లను బుధవారం నర్సంపేట ..మిగతా 2లో

### దివ్యాంగుల హక్కుల
# పరిరక్షణ లక్ష్యం

### అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం. డేవిడ్



ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో: దివ్యాంగులకు రాజ్యాంగం కల్పిస్తున్న హక్కుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమీకృత భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ చాంబర్ లో మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ అద్వర్యంలో అధికారులు దివ్యాంగుల హక్కుల కమిటి సబ్యులతో దివ్యాంగులకు ..మిగతా 2లో

### మారుమ్రోగిన
# గోవింద నామ స్మరణ

### వైభవంగా శ్రీ వెంకటేశ్వర రథోత్సవం

### ప్రతి ఏటా బ్రహ్మోత్సవాలు

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మేయర్ కొలగాని శ్రీనివాస్




కరీంనగర్, అక్షిత బ్యూరో : కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల పరిధిలోని వెదురుగట్ట గ్రామంలో ప్రతి యెడు లాగే ఈ యెడు కూడా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. భక్తుల గోవింద నామస్మరణతో పరిసరాలు మారుమోగగా, స్వామివారిని ప్రత్యేక రథంపై ..మిగతా 2లో

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



## మారుమ్రోగిన గోవింద నామ స్మరణ




**మొదటి పేజీ తరువాయి...**

భక్తులు దర్శించుకున్నారు. ఈ వేడుకను వీక్షించడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమనికి స్థానిక శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షులు మేడిపల్లి సత్యం, కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ లు వేరువేరుగా హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు జరిపించి తీర్థ ప్రసాదాలు అందించారు. పూజ కార్యక్రమ అనంతరం వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెంచాల శ్రీనివాస్, ఉప సర్పంచ్ మారం సమత శ్రీనివాస్ వార్డ్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పశ్రీనివాస్ రెడ్డి తో పాటు పురం రాజేశం, చిలుక సంజీవ్, పంతంగి ప్రభాకర్, అడ్డగుంట శంకర్, చిలుక చంద్రయ్య, జక్కుల శంకర్, పెంచాల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## విచారణ ఆలస్యమైతే ఉద్యమం ఉధృతం





**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా నల్గొండ జిల్లా ఎస్పీ పవార్ తెలిపారని కృష్ణ మాదిగ తెలిపారు. అయితే విచారణ ఆలస్యం చేస్తే వదిలేస్తారని డిపార్ట్మెంట్ అధికారులు అనుకుంటే పొరపాటేనని, సూర్య పేట జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. అంతేకాకుండా విచారణ చేసే అధికారులు నల్లగొండ జిల్లాలో ఉన్నారు కాబట్టి ఆ ఉద్యమాన్ని ఇక్కడ కూడా నిర్వహిస్తామని ప్రకటించారు. అందుకే నాలుగు రోజులు ఎదురు చూసి సోమవారం తర్వాత ఉద్యమాన్ని మరింత పటిష్టంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మాదిగ, రాష్ట్ర నాయకులు మేడి శంకర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సునిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి తరి ఏడుకొండలు, ఎరసాని గోపాల్, కూరపాటి కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సింగూరుతో 40 వేల ఎకరాలకు సాగు నీరు

**మొదటి పేజీ తరువాయి...**

నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సింగూరు జలాశయ భద్రతపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మైనింగ్, ఉపాధి కల్పన శాఖలతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, నీటిపారుదల శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఈ. శ్రీధర్, ఉన్నతాధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, జలాశయ భద్రత ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని స్పష్టం చేశారు.






జాతీయ జలాశయ భద్రతా సంస్థ రూపొందించిన నిబంధనల మేరకు సింగూరు జలాశయాన్ని పరిరక్షించాలని నీటిపారుదల శాఖ అధికారులకు ఆదేశించారు. భద్రతా నిర్మాణ పనుల పర్యవేక్షణ కోసం ప్రత్యేక సాంకేతిక కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు.

ఆందోల్ నియోజకవర్గంలో నలభై వేల ఎకరాలకు సాగునీరు అందించే పెద్దారెడ్డి ఎత్తిపోతల సాగునీటి పథకానికి సంబంధించిన సమగ్ర ప్రణాళిక నివేదికలను త్వరితగతిన పూర్తి చేసి ప్రభుత్వానికి అందజేయాలని, ఉగాది పండుగలోగా ఈ పథకానికి శంకుస్థాపన చేయాలని మంత్రులు ఆదేశించారు. సింగూరు జలాశయ కాలువల లైనింగ్ పనులను జూన్ 26లోగా పూర్తిచేయాలని స్పష్టం చేశారు. అలాగే సింగూరు జలాశయ సుందరీకరణ, పరిరక్షణ పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని, ఆందోల్ నియోజకవర్గంలో చిన్న నీటి వనరులు, చెరువుల పునరుద్ధరణ పనుల టెండర్లను పూర్తి చేసి ఈ సాగు కాలంలోనే రైతులకు సాగునీరు అందించాలని మంత్రులు ఆదేశించారు.

ఈ సమీక్ష సమావేశంలో నీటిపారుదల శాఖ ఉన్నత ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల హక్కుల పరిరక్షణ లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి...**

కల్పిస్తున్న హక్కులు, సౌకర్యాలపై నిర్వహించిన సమిక్ష సమావేశానికి అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. చేయూత పింఛన్ల పంపిణి కేంద్రాల వద్ద దివ్యాంగులకు, త్రాగునీరు, నీడ, ప్రత్యేక టాయిలెట్ వసతి వుండేలా సదరం శిభిరాల వద్ద వీల్ చైర్లు, హేల్పర్లు, త్రాగునీటి వసతి ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలో దివ్యాంగులకు కేటాయించిన రిజర్వేషన్ ప్రకారం పథకాలలో అర్హులుగా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. దివ్యాంగులకు





రాజ్యాంగం కల్పిస్తున్న హక్కుల పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి వుండాలన్నారు. దివ్యాంగుల పట్ల అనుచితంగా ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి మండలంలో అధికారులతో, దివ్యాంగుల సమస్యల పై సమావేశాలు నిర్వహించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి బాస్కర్ జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి దత్తారావు, విద్యా, వైద్యా, సంక్షేమ శాఖల అధికారులు దివ్యాంగుల హక్కుల సమితి సబ్యులు, ఇస్లాంబిన్ అహ్మద్ గాలెం వెంకటేశ్, యిప్ప రవి శంకర్, సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కొమ్మాల జాతరకు పోటెత్తిన కాంగ్రెస్ ప్రభలు

**మొదటి పేజీ తరువాయి...**

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. హోలీ పండుగ నుంచి ప్రారంభమయ్యే ఈ జాతరకు నర్సంపేట ప్రాంతం నుంచి ప్రభలు కట్టడం దశాబ్దాలుగా వస్తున్న ఆనవాయితీ అని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి





మాట్లాడుతూ.. కొమ్మాల లక్ష్మీనరసింహ స్వామి ఆశీస్సులతో నర్సంపేట నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని వందలాది గ్రామాల నుంచి ప్రభలు కట్టి లక్ష్మీ నరసింహ స్వామి జాతరకు భక్తులు ఉత్సాహంగా తరలిరావడం అభినందనీయమన్నారు. భాజా భజంత్రీలు, ఆటపాటల మధ్య కాంగ్రెస్ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY

# నాచారంలో కూల్చిన చోటే అంబేద్కర్ గద్దె పునర్నిర్మాణం



**గజ్వేల్ అక్షిత ప్రతినిధి :** అర్ధరాత్రి దొంగల అంబేద్కర్ గద్దెను కూల్చిన ఆర్ అండ్ బి అధికారులు గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి తప్పే చర్యలకు డిమాండ్. భారీ పోలీసు బలగాలు తీవ్ర ప్రతి ఘుటన మధ్యలో గద్దె నిర్మాణం. డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ అరెస్ట్ ను అడ్డుకున్న మహిళలు. భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కొసం నిర్మాణం చేసుకున్న గద్దెను రాత్రి ఆర్ అండ్ అధికారులు గౌరవరం ఎస్సై కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కూల్చివేశారు. బుధవారం ఉదయం గ్రామస్తులు డిబీ ఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం పోలీస్ బలగాల ప్రతిఘుటన మధ్య గద్దెను పున నిర్మాణం చేశారు.

వర్గల్ ల్ మండలం నాచారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు గద్దెను ఆర్ అండ్ బి అధికారులు పోలీసులు మంగళవారం అర్ధరాత్రి కూల్చి వేయడంతో సమాచారం అందుకున్న గ్రామస్తులు, డిపిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ బుధవారం నాడు ఉదయం కూల్చిన చోటే కొత్త నిర్మానాన్ని ప్రారంభించారు. నిర్మాణం అడ్డుకునేందుకు పోలీసులు విఫల ప్రయత్నం చేశారు.యుద్ధ ప్రాతిపదికన గద్దెనిర్మానం చేసి అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలు వేసి నివాళులర్పించామన్నారు. ఈ సమయంలో పోలీసులకు డి బీ ఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ కు పోలీసులతో వివాదం జరిగింది. పోలీసుల తోపులాటల మధ్యలో శంకర్ ను అరెస్ట్ చేయడాన్ని ప్రయత్నించగా మహిళలు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు శంకర్ అరెస్టును విరమించుకున్నారు.గ్రామస్తులు నిలబడి గద్దె నిర్మాణంలో బాగస్వాములయ్యరన్నారు.

ఒక వైపు ఖాకీ సైన్యానికి నిటారుగా నిలీ సైన్యం నిలబడి గద్దె నిర్మాణానాన్ని పూర్తిచేసి అంబేద్కర్ చిత్రపటం పెట్టి పూలమాల వేశారు.

ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ నిర్మాణానికి ఎవరి పర్మిషన్ అక్కర్లేదని పోలీస్ అధికారులకు తేల్చి చెప్పారు. సుప్రీంకోర్టు ఆదేశాల సాకుతో విగ్రహం ఏర్పాటును అడ్డుకోవడం తగదన్నారు.అర్ధరాత్రి దొంగల్లాగా అర్ అండ్ అధికారులు, గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి అద్వర్యంలో అంబేద్కర్ గద్దెను కూల్చివేయడం సహించరానిదన్నారు. గద్దెని కూల్చి వేసిన అర్ ఆండ్ బి అధికారులను, గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. దళితులపై అక్రమంగా నమోదూ చేసిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ అంబేద్కర్ విగ్రహాల జోలికి వస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అంబేద్కర్ విగ్రహ గద్దె కూల్చివేయడంలో మనువాదుల కుట్ర ఉందని ఆరోపించారు.

హుటా హుటిన తరలివచ్చిన అడిషనల్ పోలీస్ కమిషనర్ నాచారంలో అర్ధరాత్రి అంబేద్కర్ గద్దెని ఆర్ అండ్ బి అధికారులు వర్గల్ ఎస్సై కూల్చివేయడంతో గ్రామస్తులు బుధవారం ఉదయం సంఘటన స్థలం చేరుకొని విచారించారు. సంఘటన సమాచారం తదితర సంఘాలకు సమాచారంఅందించడంతో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ , ప్రజలు నాయకులు చేరుకొని కూల్చివేత కు నిరసన వ్యక్తం చేశారు. అప్పటికప్పుడు గద్దెను పునర్నిర్మానించి అంబేద్కర్ చిత్రపటాన్ని పెడుతున్న సందర్భంగా పోలీసులు పెద్ద ఎత్తున చేరుకొని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. సిఐ రవి రాజా ఎస్సై దామోదర్ కరుణాకర్ రెడ్డి తదితరులు సంఘాల నాయకులతో చర్చలు జరిపారు.గద్దెనిర్మానం పూర్తి చేసామని గద్దె జోలికి రావద్దని చెప్తున్నా వినకుండా సీఐ డీబిఎఫ్ నేత శంకరును అరెస్టుకు ప్రయత్నించగా మహిళలు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు వెనకడుగు వేశారు.గజ్వేల్ డివిజన్ పరిధిలోని సిఐలు ,ఎస్సైలు పెద్ద ఎత్తున పోలీస్ బలగాలు చేరుకున్నారు. సమాచారం అందుకున్న సిద్దిపేట పోలీస్ కమిషనర్ సంఘటన స్థలానికి వెళ్లాలని అడిషనల్ కమిషనర్ను ఆదేశించగా ఆయన నాచారం వచ్చి డి బీ ఎఫ్ నేత శంకర్ తొ చర్చలు జరిపారు. అర్ధరాత్రి దొంగల్లాగా గద్దెను కూల్చడం తగదన్నారు. అంబేద్కర్ విగ్రహాల జోలికి వస్తే చూస్తూ ఊరుకోమని తేల్చి చెప్పారు. పర్మిషన్ తీసుకొని విగ్రహం ఏర్పాటు చేసుకోవాలని పోలీస్ కమిషనర్ చెప్పగా పర్మిషన్ కోసం ప్రయత్నిస్తామని అయినా అయినా అంబేద్కర్ విగ్రహాలకు పర్మిషన్ ఎలా తీసుకుంటామని ఎదురు ప్రశ్నించారు. దీంతో గొడవ సద్దుమనింది. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు యాదగిరి, దళిత సంఘాల నాయకులు కృష్ణ, పుట్ట రాజు ,బీసీ సంఘం నాయకులు శ్రీనివాస్ గౌడ్, గ్రామ అంబేద్కర్ సంఘం నాయకులు మహిళ నాయకురాలు రాణి తదితరులు పాల్గొన్నారు

## నీటిపారుదల శాఖలో బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు పొందిన బజ్జురి రమణారెడ్డి



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఇరిగేషన్ శాఖలో జిల్లా లోని మధిర డివిజన్ బోనకల్ మండల సబ్ డివిజన్ కార్యాలయంలో వర్క్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న బజ్జూరి రమణారెడ్డి కి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పంపిన బెస్ట్ ఎంప్లాయ్ అవార్డును

టిజీవో రాష్ట్ర అధ్యక్షులు టిఈ జెఎసి రాష్ట్ర సెక్రటరీ జనరల్ మరియు డిప్యూటీ సీఈఓ ఏలూరు శ్రీనివాసరావు చేతులమీదుగా ఈ అందుకోవడం జరిగినది. ఈ సందర్భంగా రమణారెడ్డి ని ఘనంగా సన్మానించి ఉద్యోగి తన కలను సాకారం చేసుకోవడంలో ఎంతో కష్టపడి ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా గవర్న మెంట్ కి ఉత్తములుగా సేవ చేసినందుకు లభించే అరుదైన సత్కారంగా జిల్లా కలెక్టర్ పంపిన ఈ అవార్డును తన చేతుల మీదుగా రమణారెడ్డి కి ప్రధానం చేయడం చాలా గర్వంగా ఉందని ఈ సందర్భంగా అభివర్ణించడం జరిగినది. అటు అసోసియేషన్ లో అనేక పదవులు చేయబడుతూ ఇరిగేషన్ శాఖలో జిల్లా అధ్యక్షులుగా కొనసాగడం తన విధి నిర్వహణ పర్వంలో కలెక్టర్ నుంచి ఈ సత్కారం పొందడం చాలా సంతోషం కలిగించిందన్నారు.ఈ సందర్భంగా రమణా రెడ్డి కి జిల్లా అధికారులు ఉద్యోగులు అనేక ఉద్యోగ సంఘాల నాయకులు మరియు ఉద్యోగస్తులు జిల్లా మండల రాజకీయ నాయకులు తమ అభినందనలు తెలియజేశారు.

## జియోట్యాగ్ పేరుతో పద్మశాలీలకు పెన్షన్ నిరాకరణ

### జీవో కాపీ ఇవ్వాలని ఆర్టిఐ కింద వినతి



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** ఆసరా పెన్షన్ దరఖాస్తుల స్వీకరణలో జియోట్యాగ్ నెంబర్ తప్పనిసరి చేస్తున్న అధికారుల తీరుపై పద్మశాలీ వర్గం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి రాపోలు నరసింహా నేత సమాచార హక్కు చట్టం--2005 సెక్షన్ 6(1) కింద రామన్నపేట ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.జియోట్యాగ్ నెంబర్ తప్పనిసరి చేయాలని ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రతిని అందించాలని ఎంపీడీవో కార్యాలయ సూపరిండెంట్ శ్రీనివాస రెడ్డిని కోరారు. జియోట్యాగ్ లేకపోవడంతో 50 సంవత్సరాలు దాటిన పలువురు పద్మశాలీలు ఆసరా పెన్షన్‌కు దరఖాస్తు చేసుకోలేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. మగ్గం నేసే ఒకరికి మాత్రమే జియోట్యాగ్ నెంబర్ ఇచ్చి, ఒక హెల్పర్‌కు అవకాశం కల్పించగా, మిగతా చేనేత కార్మికులను పరిగణనలోకి తీసుకోలేదని విమర్శించారు. అర్హతను గ్రామ కార్యదర్శులు లేదా చేనేత సహకార సంఘాల ద్వారా ధ్రువీకరించి, నిజమైన చేనేత కార్మికులందరికీ పెన్షన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రామన్నపేట మండల అధ్యక్షుడు మీర్జా ఫజల్ బేగ్, మండల ఉపాధ్యక్షుడు బత్తుల సత్యం, పట్టణ అధ్యక్షుడు దిండిగల రాములు, నాయకులు రాపోలు విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిసి ఆధ్వర్యంలో అన్నప్రాసన్న వేడుకకు హాజరైన గ్రామ సర్పంచ్ బోయిన వేణు





**ఖమ్మం /అక్షిత బ్యూరో :** నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామం అంగన్వాడి కేంద్రంలో ఐసిడిసి వారి ఆధ్వర్యంలో బోయిన గోపి-మాధవి దంపతుల కుమార్తె అన్నప్రాసన్న వేడుకకు గ్రామ సర్పంచ్ బోయిన వేణు హాజరై చిన్నారి పవన్ శ్రీను ఆశీర్వదించారు.అదే విధంగా అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజన ఆహార నాణ్యతను పరిశీలించి పిల్లలకు పెడుతున్న ఆహారంలో ఎలాంటి లోటుబాట్లు లేకుండా చూసి మంచి ఆహారాన్ని అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సూరేపల్లి ప్రేమ్ కుమార్ అంగన్వాడి టీచర్లు సూరేపల్లి సుజాత ఎన్నబోయిన విజయ శ్రీలత సామ్రాజ్యం గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల కట్టడికి పటిష్ట చర్యలు





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** దామరచర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధి మాడుగులపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి కన్వర్జెన్సీ మీటింగ్ సిడిపిఓ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ మండలంలో గల గ్రామాలలో బాల్యవివాహాలు జరగకుండా నిర్మూలించడం మరియు పిల్లల అక్రమ దత్తత జరగకుండా చూడాలని గ్రామ అధికారులు అందరికీ కూడా ఇట్టి విషయాన్ని తెలియజేయాలని మండలాధికారులకు తెలిపారు. ఎంపీడీఓ వంశీధర్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పంచాయతీ సెక్రటరీలకు తెలియజేస్తామని బాల్య వివాహాలు జరగకుండా చూస్తామన్నారు. తహసీల్దార్ పావని సరోజ మాట్లాడుతూ తహసీల్దార్ పరిధిలో ఉన్న జిపిఓలు కూడా తెలియజేస్తామని చెప్పారు. ఎస్ఐ ఏ గ్రామంలోనైనా బాల్య వివాహాలు జరిగిన కేసు నమోదు చేయడం జరుగుతుందని పిల్లల అమ్మకాలు జరిగిన అక్రమ దత్తత జరిగిన కేసు నమోదు చేయడం జరుగుతుందని మండలాధికారులకు తెలియజేశారు. గ్రామ పరిధిలో ఉన్న పోలీస్ డిపార్ట్మెంట్ వారికి తెలియజేస్తామన్నారు.. కార్యక్రమంలో తహసీల్దార్ సరోజా పావని, ఎంపీడీఓ సి.వంశీదర్, ఎస్.కృష్ణయ్య, ఎంపీఓ సంగీత , ఏపీఎం మధు, తహసీల్దార్ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ రమణి, ఎపిఓ శ్రీనివాస్ రెడ్డి, సూపర్వైజర్ జి.లక్ష్మి , జె.నాగమణి, పోషణ అభియాన్ రమణి, అంగన్వాడీ టీచర్స్ సుశీల, మరియమ్మ, సాయమ్మ, అరుణశ్రీ పాల్గొన్నారు.


## మహిళా దినోత్సవం సందర్భంగా క్రీడా, సాంస్కృతిక పోటీలు

**మందమర్రి రూరల్, అక్షిత న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 06 ఉదయం 10 గంటలకు స్థానిక సి.ఇ.ఆర్ క్లబ్‌లో మహిళల కోసం వివిధ క్రీడా, సాంస్కృతిక పోటీలు నిర్వహించనున్నట్లు డీజీఎం (పర్సనల్) అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మహిళలకు త్రో బాల్, బాంబ్ ఇన్ బ్లాస్ట్ ఆటల పోటీలు నిర్వహిస్తామని, ఈ క్రీడా విభాగాల్లో మొదటి, రెండవ, మూడవ బహుమతులు ప్రదానం చేస్తామని తెలిపారు. అదనంగా గ్రూప్ డాన్స్ (ఆరుగురు మించరాదు), మహిళా దినోత్సవం అంశంపై స్కిట్ (ఐదుగురు మించరాదు) పోటీలు కూడా ఉంటాయని, ఈ విభాగాల్లో మొదటి, రెండవ బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.పోటీలలో గెలుపొందిన వారికి మార్చి 08 ఆదివారం మందమర్రి ఇల్లందు క్లబ్‌లో నిర్వహించే మహిళా దినోత్సవ ప్రధాన కార్యక్రమంలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయబడతాయని తెలిపారు.మందమర్రి ఏరియా ఉద్యోగుల భార్యలు, పిల్లలు, చుట్టుపక్కల గ్రామాల మహిళలు, అలాగే మందమర్రి ఏరియాలోని మహిళలందరూ ఈ పోటీలలో పాల్గొనవచ్చని డీజీఎం (పర్సనల్) అశోక్ వెల్లడించారు.

# వృద్ధుల ఇబ్బందులకు చెక్.. పెన్షన్ దారుల కష్టాలకు మోక్షం

### సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ఉపసర్పంచ్ సింగం శ్రావణి ఆధ్వర్యంలో పెన్షన్ కేంద్రం ప్రారంభం






**నర్సంపేట అక్షిత ప్రతినిధి:** నెక్కొండ పట్టణ ప్రజల దశాబ్దాల కష్టానికి తెరపడింది. పెన్షన్ కోసం వృద్ధులు, వికలాంగులు ముప్పుగా మారిన రైల్వే ట్రాక్ దాటాల్సిన అవసరం లేకుండా, ఇందిరాగాంధీ సెంటర్లోనే నూతన 'చేయూత' పెన్షన్ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. బుధవారం ఈ కేంద్రాన్ని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ఉపసర్పంచ్ సింగం శ్రావణి ప్రారంభించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డితో కలిసి వారు ఈ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు.

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచన మేరకు, గత ఎన్నికల హామీని నిలబెట్టుకుంటూ గ్రామపంచాయతీ నిధులతో పోలీస్ స్టేషన్ రోడ్డులోని పాత రేడియో స్టేషన్ గదిని పునర్నిర్మించి, పెన్షన్ పంపిణీ కేంద్రంగా మార్చినట్లు సర్పంచ్ తెలిపారు. పట్టణంలోని 6వ వార్డు నుండి 14వ వార్డు వరకు గల మొత్తం 9 వార్డుల లబ్ధిదారులు ఇకపై ఇక్కడే పెన్షన్లు తీసుకోవచ్చని వివరించారు. పెన్షన్ కోసం రైల్వే ట్రాక్ దాటి అవతలి వైపుకు వెళ్లే క్రమంలో వృద్ధులు, వికలాంగులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్నందున, వారి భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. లబ్ధిదారులందరూ ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని, ఎవరూ రైల్వే ట్రాక్ దాటి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని వారు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సదానందం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇదునూరి సాయికృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్, మార్కెట్ డైరెక్టర్ బొమ్మెరాబోయిన రమేష్ యాదవ్, వార్డు సభ్యులు రామారపు శిరీష, భూక్యా రవి, మహ్మద్ అమీర్, చల్ల విష్ణు రెడ్డి, దేవనబోయిన విజేందర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చల్లా రగోత్తం రెడ్డి, మూసిన శ్రీనివాస్, కొనిజేటి బిక్షపతి, మాజీ సర్పంచ్ చల్లా చెన్నకేశవరెడ్డి, గరికపాటి కృష్ణ రావు, కొత్తకొండ గణేష్, రావుల చిన్న మల్లారెడ్డి, కక్కెర్ల నాగయ్య, పొట్లపెల్లి వీరస్వామి, వనం యాకాంతం, తాళ్లపెల్లి భాస్కర్ గౌడ్, ఇండ్ల రవి, గడ్డం ఆనందం, రావుల నరసింహారెడ్డి, కందిక వెంకన్న, చల్లా కిషన్ రెడ్డి, మౌటం కృష్ణంరాజు, రామారపు రాము, ఎస్కే లాలు, ముసిని సారయ్య, గట్ల వరుణ్, నంగునూరి భాస్కర్, జన్ను రవి, ఈదునూరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వానికి ప్రతీక రంజాన్

### మహబూబ్ నగర్‌లో ఘనంగా ఇఫ్తార్ విందు పాల్గొన్న రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్





**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలో ఇఫ్తార్ విందు వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధల మధ్య సాగాయి. స్థానిక పాత్రికేయులు రఫీక్ పటేల్ ఆధ్వర్యంలో వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందుకు తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.రంజాన్ పండుగ మానవత్వానికి, క్రమశిక్షణకు మరియు సోదరభావానికి ప్రతీక అని ఆయన కొనియాడారు.

ఇఫ్తార్ అనంతరం దేశం మరియు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుతూ నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో రఫీక్ పటేల్, ఎంఐఎం జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హాదీ, కోఆర్డినేటర్ జాబిర్ బిన్ సయీద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ రహెమాన్, ఆయా ముస్లిం సంఘాల ప్రతినిదులు అన్వర్ పాష, మోసీన్ ఖాన్, బాబర్ షేక్, షేక్ సిరాజుద్దీన్, షేక్ అబ్దుల్లా, ఫారుఖ్ హుస్సేన్, అబ్దుల్ జకీ, వహీద్ ఖాద్రీ, షఫీయోద్దీన్ ఖాద్రీ, హబీబ్ అబ్దుల్ రహెమాన్, అజ్మత్ అలీ, ఎండి. ఇమ్రాన్ తోపాటు ఆయా పార్టీల కార్పొరేటర్లు ఉమేర్ కొత్వాల్, ఇమ్రాన్ షరీఫ్, ముస్తాక్ రషీద్, ఆయా పార్టీల నాయకులు షబ్బీర్ అహ్మద్ గులాం అహ్మద్ జహీర్, సాదతుల్లా హుస్సేని, అవేజ్ అహ్మద్, ఫయాజ్, ఫకృద్దీన్ ఖురేషి, కలీం, సిద్ధిఖీ, హాఫిజ్ ఉస్మాన్ ఖా ద్రీ, జహంగీర్, పాత్రికేయులు సాబేర్ తదితరులు పాల్గొన్నారు.

## హోలీ వేడుకల్లో పాల్గొన్న ఏనుగుల రాకేష్ రెడ్డి





**కాశీబుగ్గ , అక్షిత న్యూస్ :** హోలీ పండుగను ప్రజలందరూ ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని నల్లగొండ వరంగల్ , ఖమ్మం గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీగా పోటీ చేసిన ఏనుగుల రాకేష్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు హోలీ శు భాకాంక్షలు తెలియజేశారు. రాకేష్ రెడ్డి మాట్లాడుతూ రసాయనిక (కెమికల్) రంగులను వినియోగించకుండా, పూలు, ఔషధ మొక్కలు, ప్రకృతి వనరులతో తయారైన సహజ రంగులను మాత్రమే ఉపయోగించాలని సూచించారు.

పర్యావరణానికి, మనుషులకు హాని కలిగించే రసాయనిక రంగులను అస్సలు వాడకూడదని అన్నారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని, పండుగలను కూడా పర్యావరణహితంగా జరుపుకోవాలని సూచించారు.ముఖ్యంగా పిల్లలు, మహిళలు, వృద్ధుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తలు పాటించాలని, హోలీని ప్రేమ, ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా మలుచుకోవాలని తెలిపారు. ఈ హోలీ వేడుకల్లో తెలంగాణ ఉద్యమ నాయకులు కొడారి రవి , తెలంగాణ ఉద్యమ నాయకులు రాం పెల్లి శ్రీనివాసా చారి, పురుషోత్తం , సుమన్ , పవన్ , అనిల్, దేవరాజు , వి ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఎగ్గోజు రవీంద్ర చారి , రాం పెల్లి హిమాన్స్ , ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# 800 మంది యువతకు ఉపాధి



## జహీరాబాద్‌లో మహీంద్రా ట్రాక్టర్ కర్మాగారంలో 800కు పైగా ఉద్యోగాలు

### ఐటీఐ, డిప్లొమా, ఇంటర్మీడియట్ అర్హతలతో యువతకు భారీ ఉపాధి అవకాశం

**సంగారెడ్డి, అక్షిత బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర ఉపాధి మార్పిడి కేంద్రం ఆధ్వర్యంలో రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రముఖ వాహనాల తయారీ సంస్థ మహేంద్ర అండ్ మహేంద్ర కు చెందిన ట్రాక్టర్ తయారీ కర్మాగారం జహీరాబాద్‌లో 800కు పైగా ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టింది. ఈ ఉద్యోగాలు ముఖ్యంగా ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా అర్హత కలిగిన అభ్యర్థులకు అందుబాటులో ఉంటాయని సంస్థ వెల్లడించింది. ఈ సందర్భంగా బుధవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, జిల్లా పరిశ్రమల కేంద్రం ప్రధాన నిర్వాహకుడు తుల్జానాయక్, మహీంద్రా ట్రాక్టర్ సంస్థ ప్రతినిధులతో కలిసి నియామక కార్యక్రమానికి సంబంధించిన ప్రకటన పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ--ప్రైవేట్ భాగస్వామ్యంతో జిల్లాలో మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నియామకాలు ఎంతో కీలకమని అన్నారు. నిరుద్యోగ యువతకు ఇది మంచి అవకాశం అని పేర్కొంటూ, అర్హత కలిగిన యువత ఈ అవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలని సూచించారు. జహీరాబాద్‌లోని మహీంద్రా ట్రాక్టర్ తయారీ కేంద్రం ఇటీవల ఉత్పత్తి విస్తరణలో భాగంగా వివిధ విభాగాల్లో సిబ్బంది నియామకానికి ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. ముఖ్యంగా ఐటీఐ అర్హత కలిగిన వారికి యాంత్రిక పనులు, అమరిక, విద్యుత్ పనులు, వెల్డింగ్ వంటి సాంకేతిక విభాగాల్లో అవకాశాలు ఉన్నాయి. అలాగే డిప్లొమా, ఇంటర్మీడియట్ అర్హత కలిగిన వారికి నాణ్యత పర్యవేక్షణ, ఉత్పత్తి సహాయక విభాగాల్లో ఉద్యోగాలు కల్పించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిశ్రమల కేంద్రం ప్రధాన నిర్వాహకుడు తుల్జానాయక్ మాట్లాడుతూ, స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ప్రభుత్వ అధికారికంగా అందించిన నమోదు వేదిక లేదా ప్రకటనలో పొందుపరిచిన నమోదు గుర్తు ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నియామక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల యువతకు కూడా ఈ నమోదు ప్రక్రియ సులభంగా ఉండేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులు తమ విద్యార్హతలు, వ్యక్తిగత వివరాలు నమోదు చేసిన అనంతరం, వారికి ఇంటర్వ్యూ తేదీ, స్థలం సంబంధించిన సమాచారం తెలియజేయబడుతుందని పేర్కొన్నారు. మహీంద్రా ట్రాక్టర్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, తయారీ రంగంలో ఉపాధి కోరుకునే యువతకు ఇది అత్యంత అనుకూల అవకాశమని తెలిపారు. దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన మహీంద్రా సంస్థలో పని చేసే అవకాశం అరుదైనదని, భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వచ్చే అవకాశముందని వారు పేర్కొన్నారు.

# బాబోయ్.. దోమలు

### గుర్రపుడెక్క.. దోమల మోత!
### దుర్గంధానికి నిలయంగా గ్రామ చెరువులు
### గ్రామంలో ప్రజలపై దండయాత్ర
### వ్యాధుల భయంలో ప్రజానీకం
### నియంత్రణ చర్యల గురించి పట్టించుకోని యంత్రాంగం
### పూర్తిస్థాయిలో చిత్తశుద్ధి కరువు
### నిధుల పరిస్థితి అంతంతమాత్రమే
### ఇబ్బందులు పడుతున్న ప్రజలు, రైతులు



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** ఒకప్పుడు చెలిమి నీరును తలపించే విధంగా రైతులకు మంచి నీటిని అందిం చిన గ్రామ చెరువులు .. నేడు దుర్గంధానికి కేంద్రంగా మారింది. గుర్రపుడెక్క పెరిగి దోమలకు నిలయంగా మారింది. దీంతో నీర్నెముల గ్రామంలో ఉన్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బోబోయ్ దోమలు దోమలు .. ఇదీ ప్రస్తుతం నీర్నెముల గ్రామంలో జనం ఆందోళన. చెరువులో గుర్రపు డెక్క ఆకు ఎస్ సి కాలనీ లో పారిశుధ్యం అధ్వానంతో అందరికీ నిద్రలేకుండా చేస్తున్నాయి. అలాగే వ్యాధుల భయం వెంటాడుతోంది. దోమకాటు నుంచి తప్పించుకొనేందుకు ప్రజలు వేలు ఖర్చు చేస్తున్నారు. ఇటీవల పగలు, రేయి తేడా లేకుండా దోమలు దాడి చేస్తున్నాయి. వాటి నియంత్రణ టార్టాయిస్, జెట్, స్లీప్‌వెల్, గుడ్‌నైట్, మస్కిటో బ్యాట్‌లు ఇలా రకరకాలు ఆయుధాలను ఉపయోగిస్తున్నారు. దీంతో ఒక్కో ఇంటికి తెలియకుండానే నెలకు రూ.500 నుంచి రూ.800ల వరకు ఖర్చు చేస్తున్నారనడంలో సందేహం లేదు.

**ఎస్‌సి కాలనీలో డ్రైనేజీ లేక అస్తవ్యస్తం..**

మండల కేంద్రంలోని నీర్నెముల గ్రామంలో ఎస్ సి కాలనీ లో డ్రైనేజీలు లేక ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారు. 9,10 వార్డులో ఉండే ప్రజలు బట్టలు ఉతికిన, కులాయి నీరు ఇంట్లో వస్తువులను శుభ్రం చేసుకున్న నీళ్లు రోడ్లపై పారుతూ.. దోమలకు, పందులకు నివాసాన్ని ఏర్పరచుకుంటున్నాయి. అదేవిధంగా దుర్వాసన వెదజల్లడం జరుగుతుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. మర్చి,ఏప్రిల్ సీజన్ కాబట్టి దోమల బెడదతో ప్రజలకు టైఫాయిడ్, మలేరియా రోగాలు వ్యాపించి హాస్పిటల్ పాలు అవుతున్న ప్రభుత్వ అధికారులు చూసి చూడనట్లు వెళ్లిపోతున్నారు. ఇట్టి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని 9,10 వార్డుల్లో డ్రైనేజీ సమస్యను పరిష్కారిస్తారని కోరుచున్నారు. ఎమ్మెల్యే, మంత్రి, దృష్టికి తీసుకువెళ్లాలని తెలియజేస్తున్నారు. గతంలో సర్పంచ్ లేని యెడల డ్రైనేజీలను పట్టించుకునే నాథుడే లేదు. సర్పంచిని ఎన్నుకొని కూడా నెలలు గడుస్తున్నా.. ఎటువంటి స్పందన లేదని.. సర్పంచ్ చొరువతో డ్రైనేజీలను నిర్మించాలని 9,10 వార్డ్లో ఉండే ప్రజలు ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు.

## సింగరేణి సహకారంతో... స్మశాన వాటిక పరిశుభ్రం





**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి శివారులో గల హిందూ స్మశాన వాటిక పిచ్చిమొక్కలతో అపరిశుభ్రంగా తయారైంది.. ఫలితంగా అక్కడ దహన సంస్కారాలకు వెళ్లేవారు పడుతున్న ఇబ్బందులను స్థానిక లయన్స్ క్లబ్ నిర్వాహకులు గోగడ రవికుమార్, మందపాటి ప్రభాకర్ రెడ్డి తదితరులు గుర్తించారు. సమస్యను స్థానిక సింగరేణి జీఎం చింతల శ్రీనివాసరావు, ప్రాజెక్టు అదికారి ప్రహ్లాద్, మేనేజర్ రాజేశ్వరరావు దృష్టికి తెచ్చారు. ఈ ప్రాంగణం శుభ్రం చేసేందుకు సింగరేణి అధికారులు జేసీబీయంత్రాలనుసమకూర్చారు. దీంతో ప్రస్తుతం ఆ ప్రదేశం పరిశుభ్రంగా మారింది. ఈ ప్రదేశంలో మట్టి పోసి, డ్రిప్ సౌకర్యము కల్పించి అందమైన మొక్కలు పెంచనున్నట్టు లయన్స్ క్లబ్ నిర్వాహకులు తెలిపారు.

## తాళ్లమడలో గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** బుధవారం రోజు ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం తాళ్లమడ గ్రామంలో నడిరోడ్డు మీద ఉదయం నాలుగున్నర ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొని వెళ్లిపోయింది. రోడ్డు మీద పోయేవాళ్లు గమనించి సత్తుపల్లి 108 కి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సత్తుపల్లి 108 సిబ్బంది ఇఎంటీ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్లమందల కృష్ణ ,పైలెట్ రాధాకృష్ణ హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. అప్పటికే క్షతగాత్రుడి మృతదేహం రోడ్డుమీద నలిగిపోయి చిందరవందరగా పడి ఉంది. సత్తుపల్లి పోలీస్ సిబ్బంది సహకారంతో మరొక వాహనంలో సత్తుపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించడంలో కీలక పాత్ర పోషించారు. బాధ్యతాయుతంగా వ్యవహరించి, మానవత్వం చాటుకున్న రాత్రి డ్యూటీ చేసిన సత్తుపల్లి 108 సిబ్బందిని పోలీసు వారు, ఖమ్మం జిల్లా 108 మేనేజర్ అవులూరి. దుర్గాప్రసాద్ , మూడు జిల్లాలను నిరంతరం పర్యవేక్షణ చేస్తున్న ప్రోగ్రాం మేనేజర్ షేక్ నజీరుద్దీన్ అభినందించారు

## విద్యుత్తు సరఫరా తీరుపై రైతుల ఆగ్రహం



పెద్ద అడిశర్లపల్లి (గుడిపల్లి ), అక్షిత ప్రతినిధి : అల్ప విద్యుత్తు సరఫరా కారణంగా పంటలు ఎండుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని చిలకమర్రి, సురేపల్లి, రోళ్లకల్ గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక అంగడిపేట స్టేజ్ వద్ద వున్నా విద్యుత్‌హావి ఈ కార్యాలయం ఎదుట బుధవారం రైతులు తాళం వేసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత కొద్దిరోజుల నుండి వ్యవసాయ బోర్లకు సక్రమంగా విద్యుత్తు సరఫరా కావడంలేదని తెలిపారు. విద్యుత్ సరఫరా సరిగ్గాహాలేకపోవడం వల్ల పంటలు ఎండుతున్నా, అధికారులకు చెప్పినహాపట్టించుకోకపోవడంతో ఆందోళన చేపట్టామన్నారు .హావిడీఈ,ఎ ఈ అక్కడకు చేరుకుని రైతుల సమస్యలను వినిహాపరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.వారి హామీ తో ఆందోళన విరమించారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత




కరీంనగర్ అక్షిత బ్యూరో : మానేరు వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు కరీంనగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా గొల్లపల్లి గ్రామం సుల్తానాబాద్ మండలానికి చెందిన దాసరి సంపత్ అనే వ్యక్తి తన ట్రాక్టర్ నందు అక్రమంగా మానేరు నుండి ఇసుకను దొంగలించి రవాణా చేస్తుండగా బొమ్మకల్ గ్రామంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. ట్రాక్టర్లు సీజ్ చేసి నిందితుడుపై కేసు నమోదు చేసి తదుపరిచర్య నిమిత్తం కోర్టుకు పంపినట్లు ఆయన వెల్లడించారు.ఎవరైనా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్ సీఐ ఏ.నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

## గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



మునుగోడు ,అక్షిత ప్రతినిధి: ప్రమాదవశాత్తు గీత కార్మికుడు కొంపెల్లి నరసింహ లక్ష్మీదేవి గూడానికి చెందిన ఆయన రోజువారీగా తాడిచెట్టు ఎక్కడంతో పై నుండి జారీ కింద పడడంతో రెండు కాళ్లు విరిగి బలమైన గాయాలు కావడంతో అంబులెన్స్ 108 లో చికిత్స నిమిత్తం నల్లగొండకు తరలించారు.

# 'రైస్ మిల్లర్స్ అసోసియేషన్' సేవలు అజరామరం

**సామాజిక సేవల్లో ఆర్యవైశ్యులే మార్గదర్శి**

**రంజాన్ పండుగ సందర్భంగా రంజాన్ కిట్ల పంపిణి అభినందనీయం**

**యువత సామాజిక సేవల్లో పాల్గొనాలి**

**హమీద్ షేక్**



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి: మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సేవలు అజరామరం అని నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ పేర్కొన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలకు ఆర్యవైశ్యులే మార్గదర్శి అని కొనియాడారు. రంజాన్ పండుగ సందర్భంగా పలు ముస్లిం కుటుంబాలకు హమీద్ షేక్ చేతుల మీదుగా రైస్ మిల్లర్లు రంజాన్ కిట్లు పంపిణీ చేశారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా



మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో హమీద్ షేక్ మాట్లాడారు. మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు మానవత్వానికి, దాతృత్వానికి ప్రతీకగా నిలుస్తున్నారని కొనియాడారు. సర్వమత సమానత్వాన్నీ, సౌభ్రాతృత్వాన్ని ప్రదర్శిస్తూ ప్రతి ఏడాది పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం కుటుంబాలకు తమ వంతుగా సాయమందిస్తున్నారని అన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో పలు కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేసి ఆదుకున్నారని అన్నారు. విపత్కర పరిస్థితుల్లో సహృద్భావంతో, సేవానిరతితో అనేక మంది యువతలో ఆర్యవైశ్యులు స్పూర్తి నింపారని అన్నారు. తాజాగా, పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లను పంపిణీ చేశారని చెప్పారు. మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ పాలక మండలి తరపున హమీద్ షేక్ ముస్లిం సోదర సోదరీమణులకు పవిత్ర రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు. భక్తి శ్రద్ధలతో ప్రతీ ఒక్కరూ నెలరోజుల పాటు రంజాన్ ఉపవాస దీక్షలను చేపట్టాలని, ప్రపంచ శాంతి కోసం అల్లాను ప్రార్థించాలని కోరారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలకు శక్తివంచన లేకుండా సాయం అందించేందుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్నారైలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని హమీద్ షేక్ పిలుపునిచ్చారు. రంజాన్ కిట్ల పంపిణీ అనంతరం తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గోళ్ళరామ్ శేఖర్,కార్యదర్శి బాబీ, పొలిశెట్టి ధనుంజయ, కోశాధికారి గందె రాముకు హమీద్ షేక్ హార్థిక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రషీద్, ముర్తుజా, హాజీ, తదితరులు పాల్గొన్నారు.

### ముకుందాపురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

# విగ్రహ స్థల పరిశీలన

**ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లాకన్వీనర్ ఏపూరి రాజు మాదిగ**

అక్షిత న్యూస్ మునగాల: మునగాల:మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో మాదిగ గ్రామపెద్దలు మహిళలు, యువకులు హైవే పక్కన ఉన్నటువంటి మాదిగ కమ్యూనిటీ హాల్ స్థలంలో ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహంతో పాటు స్థల పరిశీలన కార్యక్రమంలో,ఏపూరి రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా కన్వీనర్ పాల్గొనడం జరిగినది అనంతరంమాట్లాడుతూ ఇట్టి స్థలంలో గత గ్రామపంచాయతీ సర్పంచ్ హయాంలోనే అంబేద్కర్ విగ్రహం పెట్టడానికి నామకరణం చేపట్టడం జరిగిందని అలాగేముకుందాపురం గ్రామంలో





ఉన్నటువంటి నిరుపేద మాదిగ కుటుంబానికి చెందినవారు గత 10 సం స్కూల్ బిల్డింగును కమ్యూనిటీ హాలుగా ఉపయోగించుకోవడం జరుగుతున్నది కాబట్టి ముకుందాపురం గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ పెద్దలు, అన్ని వర్గాల ప్రజలతోపాటు సంబంధిత అధికారులు మహానుభావుడు అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు సహకరించాలని తెలియజేశారు, ఈకార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ, మాజీ ఎంపిటిసి తాళ్లపాక వెంకట్రావు, కాలనీ పెద్దలు తాళ్లపాక బిక్షం కొమ్ము నాగేశ్వరరావు,తాళ్లపాక ప్రకాష్,బొడ్డుపల్లి ఆదాం, తాళ్లపాక బాబు,మంగళపెల్లి ముత్తయ్య, బండారు నాగరాజు, మాదాసు సైదయ్య, తాళ్లపాక పుల్లయ్య, తాళ్లపాక అజయ్, మాదా సాయి, తదితరులు పాల్గొన్నారు

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# ఈజీ మనీ ఆశకు పోయి సైబర్ నేరగాళ్ల వలలో పడి



**సైబర్ జాగరుకత దివాస్**

**జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు**

**సైబర్ నేరాల నుంచి రక్షణకు అవగాహన ఒక్కటే మార్గం**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

**సంగారెడ్డి, అక్షిత బ్యూరో:** సైబర్ నేరాల నుంచి ప్రజలను కాపాడేందుకు తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ద్వారా "సైబర్ జాగరుకత దివాస్ -- ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. మార్చి నెల తొలి బుధవారం సందర్భంగా గురువారం నాడు సంగారెడ్డి జిల్లా అంతటా ఆన్‌లైన్ మోసాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. ఈ క్రమంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎన్.వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జె ఎన్ టి యు ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, నేటి రోజుల్లో సైబర్ నేరాలు ప్రతి ఒక్కరూ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యగా మారాయని, వాటి నుంచి బయటపడాలంటే అవగాహన తప్పనిసరి అని అన్నారు. ఈజీ మనీ ఆశకు పోయి, సైబర్ నేరగాళ్లు పన్నిన వలలో పడవద్దని హెచ్చరించారు. "ఈజీ మనీ అంటే మోసం" అన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు.

సైబర్ నేరాలకు గురయ్యే వారిలో విద్యావంతులే ఎక్కువగా ఉంటున్నారని పేర్కొన్నారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్, నకిలీ ట్రేడింగ్, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్, డిజిటల్ అరెస్ట్ వంటి ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మొదట కొంత డబ్బు వచ్చినట్లు నమ్మబలికి, ఆ తర్వాత పెద్ద మోసాలకు పాల్పడతారని వివరించారు. అమాయకుల బలహీనతలే సైబర్ నేరగాళ్లకు బలంగా మారుతున్నాయని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విస్తృతంగా అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో, టెక్నాలజీని దుర్వినియోగం చేస్తూ మరిన్ని సైబర్ మోసాలు చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహనతో అప్రమత్తంగా ఉన్నప్పుడే వాటిని కట్టడి చేయగలమన్నారు. డిజిటల్ అరెస్ట్ అనే వ్యవస్థ అసలు లేదని, అలాంటి కాల్స్‌కు భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

అలాగే, ఆన్‌లైన్‌లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని, తెలియని లింకులు, ఏపీకే ఫైల్స్ ఓపెన్ చేయవద్దని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే గోల్డెన్ అవర్‌లో, అంటే 48 గంటల లోపు 1930కు కాల్ చేయాలని లేదా ఎన్‌సీఆర్‌బీ సైబర్ క్రైం పోర్టల్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఎన్‌టీయూ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, డీ4సీ సిబ్బంది, కళాశాల యువతతో పాటు పలువురు పాల్గొన్నారు.

## హోలీ సందర్భంగా గురుకుంట గ్రామంలో అంబరాన్ని అంటిన హోలీ సంబరాలు

**డిప్యూటీ సర్పంచ్ బోవల్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా వేడుకలు...**



**జడ్చర్ల, అక్షిత న్యూస్:** యువకులు భారీగా పాల్గొని ఉత్సాహంగా రంగులు చల్లుకున్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందంగా గడిపారు. హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు.. వెంకట్ రాములు, ఎర్రోళ్ల రమేష్,నరేందర్,విష్ణు, జావేద్,ప్రవీణ్,అశోక్,గణేష్,శ్రీహరీ,జగన్,రమేష్, ప్రసాద్,గణేష్,వెంకటేష్,శ్రీను,రాములు, శ్రీను,విక్రమ్, కార్తీక్, అనిల్, తదితరులు పాల్గొన్నారు...

## చెరువులో గల్లంతైన గురుకుల విద్యార్థి డెడ్ బాడీ వెలికితీత.!

**ఘటన స్థలాన్ని పరిశీలించిన మహబూబ్ నగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్**

**మృతుడి కుటుంబానికి 7.5 లక్షల ఎక్స్ గ్రేషియా..**

**కుటుంబంలో ఒకరికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం ఇందిరమ్మ ఇల్లు**





**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండల శివారులోని మహాత్మ జ్యోతిరావు పూలే సంక్షేమ బీసీ వెల్ఫేర్ వసతి గృహంలో చదువుకుంటున్న రాజు అనే విద్యార్థి వసతి గృహ శివారులో ఉన్న చెరువులో పడి మృతి చెందాడు తీవ్రంగా గాలించిన ఎన్డీఆర్ఎఫ్ బృందాలు బుధవారం నాడు రాజు డెడ్ బాడీని వెలికి తీశాయి వసతి గృహ సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే తమ కుమారుడి ప్రాణం పోయిందని రాజు తల్లిదండ్రులు విద్యార్థి సంఘాల నేతలు ఆందోళన చేపట్టడంతో ఘటన స్థలానికి చేరుకున్న మహబూబ్ నగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ వివరాలు తెలుసుకొని కుటుంబానికి 7 లక్షల యాభై వేల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లిస్తున్నట్లు కుటుంబంలో ఒకరికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం ఇందిరమ్మ ఇల్లు కలిపిస్తున్నట్టు తెలిపారు అదే విధంగా వసతి గృహ సిబ్బంది నిర్లక్ష్యంపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు ఘటన స్థలంలో షాద్ నగర్ ఆర్డీఓ ఆర్ఎన్. సరిత తో పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా షాద్ నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ పట్టణ సిఐ విజయ్ కుమార్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు ...

# ప్రభుత్వ పదో తరగతి విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్లు అందచేత

**ముఖ్య అతిథిగా డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్**

**సహకరించిన యువ సేవా సమితి,మున్సిపల్ చైర్మన్ యండి రెహానా కమల్ పాషా**

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** పదోతరగతి చదువుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 1500 పరీక్ష ప్యాడ్లు అందజేశారు యువ సేవా సమితి,మున్సిపల్ చైర్మన్ యండి రెహానా కమల్ పాషా. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పాల్గొని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలను ప్రోత్సాహిస్తున్న సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రెహానా కమల్ పాషా కి





మరియు 1500 పరీక్ష ఫ్యాడ్లు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అందిస్తున్న యువసేన సమితి బృందానికి వీరిని సపోర్ట్ చేస్తున్న దాతలకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ యండి రెహానా కమల్ పాషా మాట్లాడుతూ రానున్న ఎగ్జామ్స్ లో మంచిగా చదివి భయం లేకుండా పరీక్షలు రాసి మీకన్న మీ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ ని ఆదర్శంగా తీసుకొని మీ చదువులో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుతున్నామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు , కాంగ్రెస్ నాయకులు బొంతు వేణు

# వెంగళరావునగర్‌లో ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి పట్టణంలో స్థానిక వెంగళరావు నగర్ రోడ్ నెంబర్ 07 లో నివాసం ఉంటున్న కొల్లిపర మల్లికార్జున్ బుధవారం రోజు సొంత ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. మృతునికి 25 సంవత్సరాలు వయస్సు ఉంటుంది. మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించడం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# శర వేగంగ మహిళ సంఘ భవన నిర్మాణం



**ఆత్మకూరు(ఎం)అక్షితన్యూస్:** మండల పరిధిలోని సర్వేపల్లి లో ఆలేరు శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారం తో మంజూరైన మహిళా సంఘ భవనం వేగంగా నిర్మాణ పనుల లో భాగంగా బిల్డింగ్ స్లాబ్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి,ఉపసర్పంచ్ ఏశబోయిన వెంకన్న,వార్డ్ సభ్యులు,గ్రామ శాఖ అధ్యక్షులు ఏశబోయిన రవి,గ్రామపంచాయతీ కారోబార్ పంది స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన సర్పంచ్ గోసుల రాజేష్



**నడిగూడెం, అక్షిత న్యూస్:** మండల పరిధిలోని చెన్నకేశపురం గ్రామ పరిధిలో గల  అంగన్వాడీ కేంద్రాన్ని బుధవారం గ్రామ సర్పంచ్  గోసుల రాజేష్  పరిశీలించారు. అంగన్వాడీ సెంటర్లో  నెలకొన్న సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం పంపిణీ చేయాలని సూచించారు. గర్భిణీ స్త్రీలకు అందించే పాలు గుడ్లు పౌష్టికాహారం పట్ల ఆరా తీశారు. గర్భిణీ స్త్రీలకు అంగన్వాడీ కేంద్రంలో సదుపాయాలు కల్పించాలని అన్నారు. అనంతరం అంగన్వాడీ పిల్లలు, గర్భిణీ స్త్రీల తో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పప్పుల భాగ్యమ్మ, పిల్లలు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# టెలికాం ఉద్యోగి వెంకటరమణారెడ్డి మృతి

# ఎమ్మెల్యే దొంతి పరామర్శ

**నర్సంపేట అక్షిత ప్రతినిధి:** మండల కేంద్రానికి చెందిన టెలికాం ఉద్యోగి కొల్లి వెంకటరమణారెడ్డి అనారోగ్యంతో బుధవారం కన్నుమూశారు. ఆయన కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి కొల్లి సుబ్బారెడ్డికి సోదరుడు. వెంకటరమణారెడ్డి మృతి వార్త తెలిసిన వెంటనే నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండలోని మృతుని నివాసానికి చేరుకుని నివాళులర్పించారు. వెంకటరమణారెడ్డి భౌతికకాయంపై ఎమ్మెల్యే పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మృతుని సోదరుడు సుబ్బారెడ్డిని, ఇతర





కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృదుస్వభావిగా పేరున్న వెంకటరమణారెడ్డి మరణం నెక్కొండ మండలానికి తీరని లోటని, బాధిత కుటుంబానికి తాము పూర్తి అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

నివాళులర్పించిన వారిలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, పట్టణ అధ్యక్షుడు ఇదునూరి సాయికృష్ణ, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు ఉన్నారు. అలాగే రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మండల నాయకులు చల్లా శ్రీపాల్ రెడ్డి, చల్లా పాపిరెడ్డి, మెరు విజయ్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గై లక్ష్మణ్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు బోడ శ్రీకాంత్ నాయక్, విశ్రాంత విద్యుత్ శాఖ అధికారి చల్లా రఘోత్తం రెడ్డి, మెట్టు నర్సింహారెడ్డి, గుంటుపల్లి ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కొమ్మల జాతర ప్రభ బండ్ల ఊరేగింపు

**ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

**నియోజకవర్గవ్యాప్తంగా తరలివచ్చిన ఆరు మండలాల శ్రేణులు**





**నర్సంపేట అక్షిత ప్రతినిధి:** దుగ్గొండి మండల పరిధిలోని గిర్నిబావి గ్రామంలో బుధవారం నిర్వహించిన కొమ్మల జాతర ప్రభ బండ్ల ప్రదర్శన అత్యంత వైభవంగా సాగింది. నర్సంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాల సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా ఏర్పాటు చేసిన ఈ ప్రభ బండ్లను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సంపేట, దుగ్గొండి, నల్లబెల్లి, చెన్నారావుపేట, ఖానాపురం మరియు నెక్కొండ మండలాల ప్రజలు ఐక్యమత్యంతో ఈ ఆధ్యాత్మిక వేడుకలను నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామీణ కళలను, పండుగలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ఈ జాతర ఉత్సవాలు ప్రజలందరికీ సుఖశాంతులు చేకూర్చాలని ఆకాంక్షించారు. నియోజకవర్గవ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి కార్యకర్తలు, భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ, నియోజకవర్గ యూత్ కన్వీనర్‌తో పాటు ఆరు మండలాలకు చెందిన క్లస్టర్ బాధ్యులు పాల్గొన్నారు. అలాగే జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు. డప్పు చప్పుళ్లు, బాణసంచా వేడుకల మధ్య నిర్వహించిన ప్రభ బండ్ల ఊరేగింపు గిర్నిబావి పురవీధుల్లో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

# వన్నెల్ (కే) జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలకు సైన్స్ ల్యాబ్ మంజూరు

**భూమి పూజ ఘనంగా**





**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:** నందిపేట్ మండలం వన్నెల కే గ్రామంలోని జెడ్‌పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి ఏడబుల్యూపి నిధుల నుంచి రూ.13 లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేయించడంలో ఎంపి ధర్మపురి అరవింద్ కీలక పాత్ర పోషించారు. స్థానిక శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి సహకారంతో ఈ నిధులు మంజూరయ్యాయి.

ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి చిన్నయ్య ఉప సర్పంచ్ మొహమ్మద్ ఖలీమ్,వార్డ్ సభ్యులు డొంకేశ్వర్ మౌనిక, సలిగంటి రజిత, తంబర్త సుశీల, షాదుల్ల గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, విద్యా కమిటీ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు భరత్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే ఈ సైన్స్ ల్యాబ్ మంజూరు చేయించిన ఎంపీ, ఎమ్మెల్యే కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ విద్యా అభివృద్ధికి ఇది ఒక ముఖ్యమైన అడుగుగా స్థానికులు అభిప్రాయపడ్డారు.